

అరుణోదయం

'ప్రసూన'

బిజర్ మోగేసరికి మేగజైన్ తిర గేస్తున్న వాడల్లా లేచి తలుపు తీశాడు భాస్కర్

హాల్లో ! అరుణా! ఏమిటీ నేను కలగంటున్నాగదా! అంటూ ఆమెను చూస్తూ నిలబడిపోయాడు

నమ్మలేనట్టుగా మాటలు విని హాల్లోకి వచ్చింది వసుంధర

మీరూ గుమ్మానికి అడ్డంగా నిలబడితే లోనికి వచ్చేవాళ్లెలా వస్తారు?'

వసుంధర మాటలకు ఈ లోకంలోకి వచ్చాడు భాస్కర్

భాస్కర్ దారికి అడ్డం తప్పుకోగానే, అరుణ లోనికివచ్చింది

'అరుణా! ఈమే నా మిసెస్!' అంటూ వసుంధరను పరిచయం చేశాడు

'నమస్కారమండీ!'

అరుణను తన భార్యకు పరిచయం చేశాడు భాస్కర్

'మీ రెవ్వరు వచ్చారు వూరినుంచి?'

'మూరు వెల అవుతుంది!' అంది వసుంధర.

'అబ్బ! ఇన్నాళ్లకు చూడాలిగాను మీ మిసెస్‌ను పాపం అచ్చం మీ పోలికే! తాలా ముద్దుగా వుందిసుమా!' అంటూ వసుంధర దగ్గర్నుంచి పాపాయిని తన వేళ్లలోకి తీసుకుని ముద్దులాడింది అరుణ

'అలా నిలబడిపోయావేం అరుణా కూర్చోకూడదూ.. వసూ.. అరుణకు మీల్స్ రెడీ చెయ్యి!'

'వద్దు భాస్కర్, ఈపూట భోజనం చెయ్యను ఈలోజ ఏకాదశి కదూ! ఇంత భక్తితో మిమ్మల్ని శ్రమపెట్టడం దేనికని టిఫిన్ కూడా బస్‌స్టాండులో తిని వచ్చాను !

'టిఫిన్ కేమిటి? ఫరవాలేదు లైట్‌గా తీసుకో !'..

వసూ! అలా నిల్చుని చూస్తావేం, తొందరగా కానీయ్, ఏదో ఒక టిఫిన్' ఆర్డరు జారీచేశాడు భాస్కర్

'ఆవిడ టిఫిన్ తినే వచ్చానంటున్నారు తీరా చేసేంత్యాత వేస్టు బపోతుందని ఆగాను ' అంటూ లోనికి వెళ్ళింది

'అలా కూర్చోండి అరుణా!' అంటూ కుర్చీ చూపించి, తను మరో కుర్చీలో కూర్చున్నాడు

'ఎమిటి విశేషాలు? అంతా బాగున్నారు కదా

ఓ బ్రహ్మాండంగా !

అలా ప్రారంభమై పాత సంగతులు వేపు వెళ్లాయి

ఎవో గతాలు గుర్తు తెచ్చుకుని భాస్కర్ ఏదో తమాషాగా మాట్లాడితే, అరుణ ఆ మాటమీద ఏదో జోక్ కట్‌చేసింది

భాస్కర్ 'ఫకేలు' మని నవ్వడంతో అరుణ భృతి కల్గింది

'పెండ్లిచేసు కోకూడదూ ! ఇంకా ఎన్నాళ్లు బ్రహ్మచర్యం ?'

ఏం నీకేమైనా బాధగా వుందా !' నవ్వుతూ అంది

పెండ్లి చేసుకుని వుంటే యింత పాపాయి పుట్టిన డేదికదా !'

'ఇంకా నయం మీరాయంత లబ్బాయి అన్నారు కాదు !' అంటూ ఘల్లుమని నవ్వేసింది భాస్కర్, అరుణ రెండు, మూడు రివి షాలు నవ్వరోకే మునిగి పోయారు

ప్లేటులో టిఫిన్ తీసుకు వచ్చిన వసుంధరకు వాళ్లిద్దరి మధ్య ఒళ్లు కదిలి పోయేటంత నవ్వుకు కారణం అర్థం కాలేదు

'మీరుకూడా యిలా కూర్చోండి వసుంధరగారు' అంది అరుణ భాస్కర్ ప్రక్కన వచ్చి కూర్చింది అరుణ

వాళ్ల మధ్య మాటలు సాగుతూనే వున్నాయ్ ! ఎప్పుడు అరుణ అడిగే ప్రశ్నలకు వసుంధర పొడిపొడి సమాధానాలు చెబుతోంది వాళ్లిద్దరి మధ్య ఇరుగ్గా ఫీలవుతోంది

కాస్సేపు వసుంధరతో మాట్లాడి, టైము చూసుకుని 'ఒస్తుకు టైవైంది, వస్తానండి అంది

'ఈరోజు ఆగి రేపు వెళ్దురు గాని' అంది వసుంధర

రేపు వెళ్లాల్సుంటే!' అన్నారు భాస్కర్

'అట్లైతే వెళ్లరి?' అంటూ బయల్దేరి పోయింది

భాస్కర్ ఒస్సు స్టాండువరకు వస్తానంటే వద్దని, రిక్షాని పిలిచి అందులో ఎక్కి ఒయ్యిదేరింది అరుణ వీధివరకు సాగనంపి చిర భాస్కర్‌కు అరుణ మరిచి పోయి వెళ్లిన 'డైరీ' కనబడింది టేబుల్‌మీద

'వసూ! ఈ డైరీ అరుణది కదూ!'

'అవును మరిచి పోయింది కాబోలు ఆవిడ !'

'బస్‌స్టాండ్ కెళ్లి యిచ్చి వస్తా' అంటూ బయలుదేరాడు భాస్కర్

ఎది నివిషాలకో బస్సు వస్తోంది కాని, ఒక దాంట్లోను హైదరాబాదుకు టిక్కెట్టు దొరకలేదు అరుణ అలా చూస్తూ నిలబడిపోయింది

భాస్కర్ వచ్చి డైరీ యివ్వగానే థాంక్స్ చెప్పింది అరుణ హైదరాబాదుకు టికెట్టు కోసం భాస్కర్ కూడా ప్రయత్నిస్తాడు కానీ ఏ బస్సులోనూ ఒక టిక్కెట్టుకూడా దొరకలేదు అందులోనూ ఆరోజు సంక్రాంతి పండుగ వెళ్లిన మూడో రోజు రాత్రి పన్నెండు గంటల కొచ్చే లాస్ట్ బస్సువరకూ ఎదురు చూశారు కానీ, అందులో కూడా టిక్కెట్టు దొరకలేదు అరుణకు

'సరే ఇంటికెళ్లి పోదాం! రేపు అది వారమైగా! ఎలాగూ శలవు కాబట్టి రేపు బయలుదేరి వెళ్లవచ్చు' అన్నాడు భాస్కర్

సరేనంది అరుణ ఇద్దరూ బయల్దేరి చెరో రిక్షాలో ఇంటికొచ్చారు

' బస్సులో టికెట్ దొరకలేదు వసూ!'' అంటూ వచ్చిన భాస్కర్‌ను ఒక్కక్షణం అదలా చూసింది వసుంధర

ఉదయం ఏదో ఒక టాక్సీలో వెళ్లాలనుకుంది అరుణ భాస్కర్ బలవంతం వల్ల ఆ పగలు బయలుదేరడానికి వీల్లేక పోయింది సాయంత్రం వరకు భాస్కర్‌తోను, వసుంధరతోను కబుర్లతో పరదాగా గడిపేసింది

రాత్రి బస్సుకు వెళ్లాలి తప్పదంది భాస్కర్ సరేనన్నాడు

హైదరాబాద్ వెళ్లే బస్సులు రాత్రి తొమ్మిదిన్నరనుంచి పన్నెండు గంటల వరకూ వున్నాయ్

అరుణ భోంచేసుకుని రెడీ అయ్యింది

''మళ్లీ ఏం మర్చిపోలేదు కదా!'' అన్నాడు భాస్కర్ నవ్వుతూ

'తెచ్చివ్వడానికి నువ్వున్నావుగా !'' అంది నవ్వుతూ అరుణ

ఆ మాటకు వసుంధర అదోలా ఫీలయ్యింది

''భాస్కర్! ప్లీజ్ కొంచం రిక్షాను పిలిపిస్తావా?''

''అవశ్యం'' అంటూ రిక్షాకోసం బయట కెళ్లాడు

ఏవో హైదరాబాదు సంగతులు చెబుతూ సూట్‌కేసు సర్దుకుంటోంది అరుణ కానీ వసుంధర ఈలోకంలో లేదు ఏదో పరధ్యానంగా వింటోంది

భాస్కర్ తనముందు మరో ఆడదానితో అంత విపరీతమైన చనువుగా వుండటం వసుంధరకు నచ్చలేదు

ఎప్పటినుంచో స్నేహితులు! మరి వీళ్లిద్దరికీ ఎలాటి పరిచయాలో? ఎంత కాలంగా పరిచయాలో ?

పెళ్లయిన క్రొత్తలో అప్రయత్నంగా చదివిన భాస్కర్ డైరీలోని పేజీలు చెప్పిన సంగతులు గుర్తు కొచ్చాయి

అరుణని పెండ్లి చేసుకోవాలని కలలు గంటూ భాస్కర్ వ్రాసుకున్న డైరీలోని పేజీలు ఎనిమిదీ తీలా కళ్లముందు తిరిగాయి

ఈరెండురోజులుగా ఆయన ముఖంలో ఎన్నడూ లేని సంతోషం, ఆనందం ఎందుకు వెలిగిస్తోంది? ప్రియురాలిని కలవనుకున్నందుకా ?!

'అరుణా! రిక్షా వచ్చింది!' అంటూ భాస్కర్ లోనికి వచ్చాడు

మరి నీవో?' అంది అరుణ

'ఒకటే రిక్షా దొరికింది! దారిలో ఏ ఒక రిక్షా ఎక్కివస్తాను లేకపోతే ఎంతసేపు? అయిదు నివిషాల్లో నడిచి వచ్చేస్తాను బస్సు స్టాండుకు !'

వట్టిది అబద్ధం! పీది మలుపు తిరిగే సరికి ఈయన కూడా అవిడ రిక్షాలోనే కూర్చుంటారు! అదేదో సినిమాలో కామెడియన్‌లా రిక్షాలోనే నరసాలు ప్రారంభిస్తారు! అందుకే నిన్నరాత్రి ఎక్కడెక్కడికో అంతసేపటివరకు షికార్లు కొట్టి హైదరాబాదుకు ఒక్క టికెట్టు దొరకలేదని వచ్చారు! ఎంత వచ్చి అబద్ధం! నన్ను మోసం చేస్తున్నారాయన అంటూ మనస్సులోనే తర్కించుకొంటోంది వసుంధర

'నేనుకూడా వస్తాను, ఇంకో రిక్షా పిలవండీ' అంది వసుంధర

'ఏమా! నువ్వుకూడా వస్తావా? బస్సు స్టాండుకు!' ఆశ్చర పోయాడు భాస్కర్

'అవునండీ! అరుణను విడిచిపెట్టి బుద్ధి కావడంలేదు నాకు'

'సరే' అని బయటకు వెళ్లి, కాస్సేపటికి మరో రిక్షాని తీసుకొచ్చాడు అరుణ, వసుంధర ఒక రిక్షాలో కూర్చున్నారు భాస్కర్ రెండో రిక్షాలో కూర్చుని బస్సు స్టాండుకు చేరారు

అదేమిటో క్రిందటి రోజు ఎంత ప్రయత్నించినా ఒక టికెట్టు దొరక లేదు ఈలోజ వెళ్లిన కాస్సేపటికే టికెట్టు దొరికింది

ఒకసారి వసుంధరను హైదరాబాద్ తీసుకురమ్మని భాస్కర్‌తో మరీ మరీ చెప్పి అరుణ బస్సులో వచ్చి కూర్చుంది వసుంధరకు 'టా టా' చెబుతుంటే బస్సు కదిలి వెళ్లిపోయింది

బస్సు స్టాండుకు వచ్చిన వసుంధర ముఖంలోని కళలు పరిశీలిస్తూనేవున్నాడు భాస్కర్ ఆ ముఖంలో అనుమానపు నీడలు వున్నట్టుగా తోచింది భాస్కర్‌కు

అవును సందేహంలేదు అరుణతో పరిచయమైన కొద్ది గంటల్లో ఇంత అప్యాయతా? కాదు! తన స్వంత చెల్లెలు వస్తే గుమ్మం వరకైనా సాగనంపని వసుంధర అరుణను బస్‌స్టాండు వరకు సాగనంపడానికి వచ్చిందంటే అరుణకూడా తను వున్నానేగా! అవును! కేవలం ఏదో అనుమానం మనసులో వుంచుకుని అప్యాయత నటించింది అంతా నటనే ! కేవలం నటనే !

రిక్షా పిలిచి, ఇద్దరూ కూర్చున్నారు భాస్కర్ మళ్లీ ఆలోచనల్లో పడ్డాడు

ఎంత ఎత్తుమైన వాళ్లు వచ్చినా సాగనంపడానికి బస్‌స్టాండుకు రాని వసుంధర, ఈరోజు వచ్చిందంటే అరుణపై తన కేర్పడిన అప్యాయతా? కాదు! ఏమిటి? ఏమీకాదు!

భాస్కర్ ముఖ వికారంగా మారింది పై పెదవి క్రింద పెదవిని నొక్కుతోంది

అవును! వసుంధర ప్రేమ నన్ను ఏదో అడ వానిస్తూనే వచ్చింది చ! వసుంధర అరుణను, తనను కలిపి అనుమానిస్తోంది సందేహం లేదు !

రిక్షా దిగి ఇంట్లో అడుగు పెట్టా రిద్దరూ

భాస్కర్ కళ్లలో అసహనం, కోపం స్పష్టంగా గోచరిస్తోంది వాడికి

ఆజ్ఞలా వసుంధర ఇంట్లోకి అడుగు పెడుతూనే విసురుగా లోనికి వెళ్లి పోయింది, ఏమీ మాట్లాడకుండా.

'వసూ!' గట్టిగా అరిచాడు భాస్కర్ జవాబు రాలేదు.

'వసూ! నిన్నే.!

'ఏం?' అంటూ విసురుగా ముందుకు వచ్చింది.

'నన్నేదో అనుమానించి కడుపు మండ్లి వెంబడించి బస్సుస్టాండు కొచ్చావు ?'

'సరాయి ఆడదానితో కలిసి అర్ధరాత్రి తిరుగుతుంటే ఎవరైనా ఏమను కుంటారో' అనే లెఖ్ఖ మీకు లేకపోతే నాకు లేదనుకున్నారా ?'

తను అడిగిన ప్రశ్నకు తలవంచు కుంటుందనుకున్న భాస్కర్‌కు వసుంధర జవాబు శరఘాతమే అయ్యింది.

'నేను మునుపూ, ముందట అలా తిరిగాననా నీ ఉద్దేశ్యం?'

'నా ఉద్దేశ్యం కాదు, ప్రజల ఉద్దేశ్యం చెబుతున్నాను!'

'బుద్ధిలేక నీ అనుమానాలు నీలో పెట్టుకు ప్రజలు, ప్రజలు అంటా వెందుకు?'

'అవును! నేను అనుమానాల పుట్టను!'

'నీ అతి తెలివితో ఇంటికొచ్చినవాళ్లని శంకించి అగ్గిపరుస్తావా?'

'నేనెవ్వ నిగ్గిపరచలేదు!'

అంతమాత్రం అరుణ అర్థం చేసుకో లేదూ?'

ఎటువంటి బుద్ధులు వున్నవాళ్లకి అటువంటి ఉద్దేశ్యాలే పుడతాయి

'వసూ !' కోపంతో భాస్కర్ కళ్లు పెద్దవయ్యాయి

'ఏం? మీరిద్దరి మధ్య నేను అడ్డు వచ్చాననేగా మీ బాధ!'

'షటప్!'

'సిగ్గులేని మాటలు మాట్లాడేవాళ్లు వోరు మూసుకోవాలి నాకేం?'

'ఒళ్లు దగ్గరెట్టుకుని మాట్లాడు లేకపోతే '—కోపంతో భాస్కర్ వణికాడు

'కట్టుకున్న పెళ్లాన్ని ఏమైనా అడ దానికి సిద్ధమేకాని ప్రియురాలి నేమన్నా అంటే కోపంరాదూ !'

వసుంధరకు చెంప అదిరిపోయింది

భాస్కర్ విసురుగా బయటకు వెళ్లి పోయాడు

ఉదయం లేచిన భాస్కర్, హోటల్ కెళ్లి కాఫీ త్రాగి వచ్చాడు భాస్కర్ తిరిగి వచ్చేసరికి టేబుల్ ముందు టిఫిన్, కాఫీ రెడీగా వున్నాయి వాటివేపైనా చూడకుండా ఆఫీసుకు వెళ్లిపోయి, మధ్యాహ్నం భోజనానికి కూడా రాలేదు

వసుంధరలో అసహనం పెరిగి పోయింది తను టిఫిన్, కాఫీలు సిద్ధ పరిస్తే భాస్కర్ తినకుండా వెళ్లడం, మధ్యాహ్నం భోజనానికి రాకపోవడం తన నేదో కించపరిచినట్లుగా భావించింది వసుందరలోని అహం దెబ్బతింది తప్పంతా ఆయనలో వుంటే, తను ప్రాకులాడ్డం దేనికి? అయినా యిలువంటి విషయాల్లో మొక్కవుడే జాగ్రత్తపడాలి ఈ మగాళ్లని అసలు నమ్మడానికి వీల్లేదు!' అనుకుంది

ఆరోజు సాయంత్రం కూడా హోటల్‌లో భోంచేసి వచ్చాడు భాస్కర్

తర్వాత రోజు సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి బయలుదేరుతుంటే ప్రక్కింటి కుర్రాడు, తాళం చెవియిచ్చి వెళ్లిపోయాడు వసుంధర ప్రక్కింటావిడతో కలిసి సినిమాకి వెళ్లుంటుందని వూహించాడు భాస్కర్ అలా బజారువేపు దారితీశాడు

తలుపు తీసి లోపలికి అడుగుపెట్టిన భాస్కర్‌కు టేబుల్‌మీద ఒక చిన్న చీటీ, దానిమీద ఓ పేరు వెయిటు కన్నం చాయి బూట్లు విప్పుకుని, కుర్చీలో వెనక్కి జారి తీరిగ్గా చేతిలోకి చీటీ తీసుకున్నాడు

ఇంట్లో ఇల్లాలి ఉనికిని గుర్తించక, బాధ్యత లేకుండా ప్రియురాలి వెంబడి తిరిగే ఒక కాలేజీ స్టూడెంట్‌లా మీ ప్రవర్తన బాగాలేదు పైగా ఏమీ ఎరుగని ప్రవరుడిలా ఫోజుపెట్టి వున్నమాట అడిగానని ఉడుకుమోత్తనం కొద్దీ, రహస్యం దెలిసిపోయిందనే కోపం కొద్దీ చెంప అదిరేటట్టు కొట్టారు

ఇలా నీచపు పనులకు పాల్పడే వ్యక్తి ముందు నటిస్తూ జీవింపలేను

ఎతి చిన్న విషయానికి చెంప అదిరే టట్టు కొట్టిన రోజులు కూడా నాకు జ్ఞాపకం వున్నాయి అంతేకాదు పెళ్లయిన కొత్తలో నన్నెందుకంతగా ఈసడించు కునేవారో నా కిప్పుడే అర్థమయ్యింది మీ అసహ్యాపు ప్రవర్తన భరించే శక్తి నాకు లేదు 'ప్రస్తుతానికి మా అన్నయ్య దగ్గరకు వెళ్లుతున్నాను నా నిర్ణయం తర్వాత తెలుసుకంటారు మీకు కట్టు కున్న భార్యకన్నా ఆ ప్రియురాలే ఎక్కువ కాబట్టి, ఆమె దగ్గరకే పరుగెత్తండి

సెలవ్

వసుంధర''

ఆ చీటీ భాస్కర్ గుప్పిట్లో నలిగి పోయి విసురుగా మూలకి ఎగిరి పడింది

వసుంధర అన్నగారింటికి చేరిన మూడో రోజునే ప్రక్కింటి సుందరి దగ్గర్నుంచి లెటర్ వచ్చింది

పక్కింటి సుందరికి తనంటే చాలా ఇష్టంట భాస్కర్ తనపై చూపుతున్న నిరాదరణను తానెంతో జీర్ణించుకుని అప్పు డప్పుడు తనకెన్నో బోధలు కూడా చేసేది అవిడ చెప్పిందాన్నిబట్టి సుందరి తనకేదో దూరపు బంధువు కూడాను

అసలు అవిడ సహోపిదనే అన్నగారి దగ్గరకు వెళ్లింది వసుంధర వెళ్లే టప్పుడు యిక్కడి విశేషాలు వ్రాస్తుండ మని కూడా చెప్పి వచ్చింది సుందరి ఎలా వ్రాసుంటుందా అనుకుంటూ కవరు విప్పింది సుందరి వ్రాసిన లెటర్‌తోబాటు మరో ఇన్లాండ్ లెటర్ కూడా వుంది అందులో

ముందుగా సుందరి వ్రాసిన లెటర్ చదివింది దాంట్లో వున్న సారాంశమల్లా, వసుంధర వెళ్లిన తర్వాత రోజునుండి

(మిగతా 7వ పేజీలో)

ఇది ఉగాది

ఇది ఉగాది — సరసపికగాన వినోది
చలిచీర విడిచి ఆమని సొగసుల ఎరాడి
చక్కదినాల పుప్పొడి బొట్టు పెట్టుకుంది.
చిలుపు తలపుల వొయ్యారంతో
వసంతరాగం ఆలపించింది
సవతా పిభూతి సలుదెసల చిమ్ముతూ
నాట్యం చేసింది నవరస భంగిమలతో.
ఆమని పసిడిపళ్లెరంలో పూలుతెచ్చి
అనంగుని పాదార్చన చేసింది
దోరమామిడి పిందెలు రుచిచూపించి
పరిపక్వ ఫలాల రస పిపాస పెంచింది.
పండుటాకుల పాత వగలన్నీ రాల్చి
గుండెలో క్రొత్త ఆశలు రేపింది
భూత భవిష్యత్తుల మధ్య తెరతీసి
పాత క్రొత్తల చేతులు కలిపింది
ఇది ఉగాది — సరస పికగాన వినోది
విచ్చింది — మల్లెపూలు తెచ్చింది

— డా. శంకర శ్రీరామారావు



ఉగాది అంటే ఏమిటి?

(1 వ పేజీ తరువాయి)

కల్పి కల్పిగా ప్రవహిస్తూనే వున్నాడు ప్రస్తుత శ్వేతవరాహ కల్పానికి ఇప్పటి వి ధిప్రకారమైన ఈ కల్పపు రాజు త్రేతాయుగంలో ''శ్రీరఘుసంతతోయు ధికి శీతల యుగాంతుడు''గా జన్మించాడు రామచంద్రుడన్న నామాన్ని ఎన్నుకోర కం చేసుకున్నారు ఆ మహా యు ధర్మమూర్తి జనకం ఒక్క రఘు వంశానికే కాదు భారత వర్షానికీ, యావత్తు మానవ లోకానికీ పరకారణమైనది నాటి శ్రీరామ జననానికి తొమ్మిది రోజుల ముందటి ఉగాది ఈ కల్పానికి శుభోదయ దేశ మెల్లెడలా, క్షాత్రశక్తి కనానికై, జాతి సమష్టి భావన సంకోచించకుండేటట్లు, ధర్మ ఆచరణం, ధర్మ రక్షణం, సర్వం విస్మరించుం ఒకవిధమైన స్థైర్యంతో, ధైర్యంతో లోకం కొట్టుమిట్టాడుతున్న దశలో వ్రతివ్యక్తీ మోహ వదాలతో మగ్నుడూ, జడత్వ భూయిష్టంగా జాతి జాతంతా శరీర సమ్మోహంతో ఎడిపున్న కాలవది ఈ జాతియొక్క జడత్వాన్ని ఆ రాగా తీసుకుని, పదితలల రావణుడు మితిమీరిన దుష్కృత్యాలతో లోక కంటకుడై పెచ ల్లిపోయాడు ఉన్న ఒక్క తలనే ఎరిగి విని యోగించుకోక సామాన్య జనతా, నారి నేతలూ, 'అతలం'గా వున్న దశలో వున్న పదితలలనూ విశ్వంభలంగా వినియోగించి, లీభత్వ విచారణం చేస్తున్న రావణుని ఘోర కృత్యాలలో జాతి జాతి పగార్లిల్లుతున్న ఘోర భీకర తరుణ మది సామాన్య జాతి సైతం సుఖంగా నిద్రించేందుకు నోచు కోని ధూర్త అది అంతంటి సమయాన శ్రీరామచంద్రుడు స్వీయజనతనూ, వస్తు భాన్నీ విడిచి, ఎండ్రెండేండ్లకాలం దేశ మెల్లెడలా తిరిగి తిరిగి, జాతీయుల యిక్కట్లకు కారణమైన రక్కసులను గాలించి గాలించి సంహరించి, చివరకు లోక కంటకుడైన రావణుని ఎని వధించాడు

శ్రీరామచంద్రుడు తాను స్వీకరించి, నిర్వహించిన ఈ మహాకార్య నిర్వహణంలో సమాజంలోని అన్ని తరగతుల ప్రజలనూ సంఘటిత పరచి సమీకరించుకో గలిగాడు లోకోత్తరమైన ఒక విశిష్ట కార్యనిర్వహణార్థం సామాన్య లోకాన్నా మైనా పడవ పడిపే గుహనిమండీ — సమాజంనుండీ దూరమై తపస్సులు చేసు కంటూ గడిపే మహా బ షిసత్తములదాకా అందరి కృషీ, దక్షత నూ, నికుక్షు సోధ వాళిమూలంగా మళ్లించగలిగిన మహాసంఘ టనా దక్షుడు శ్రీరాముడు అందుకే, ఆయన తన జాతికేకాక, అన్ని జాతులకూ, మానవజాతికే ఆదర్శం శ్రీరాముడు ఆదర్శ నేత, ఆదర్శ సహోదరుడు, ఆదర్శ పతి, ఆదర్శ శిష్యుడు ఆదర్శ పురుషుడు అంతే కాదు ధర్మం అంటే ఇది అని తాను త్రికరణంగా ప్రస్తుటం చేసినవాడు అందుకే భారతీయులకే కాక 'మానవ ధర్మం' అనేదానిపై విశ్వాసం గల ప్రతి వ్యక్తికీ ఆయన ఎనలు పరమ ఆదర్శం ఆయన నెలకొల్పిన 'రామరాజ్యం' మరి వాటినుండీ ఆదర్శమే అయి మిగిలింది

సరిగా అంతటిదే మరో ముహూర్త శకం! యుధిష్ఠిరుడ —ధర్మపు మరొక అవతారం—ధర్మరాజు ఆయన కాలంలోను లుంతటి సర్వక్షుణ సమీకరణం జరిగింది కౌరవులు అధర్మాచరణం చేయడమే కాక, లోకానికి ఒక చెడు పరవడిని దిద్దుతున్న విపత్కర స్థితిలో ధర్మక్షేత్రమైన కురు క్షేత్రంలో కౌరవుల నోడించి, ధర్మజుడు పట్టాభిషిక్తు డైన రోజు ఉగాది! ఆ కౌరవుల దుష్కార్య పరంపరకు భరతవాక్యం పలకానికి సమాజ సవస్తీస్థితి ఘట పరచే మహాకార్యాన్ని స్వీకరించినవాడు ధర్మజుడు ఆతడు పరి ధర్మపు అవ తారమే! ధర్మజుడు తన సోదరులతో సహ వంద్రెండ్లు అరణ్యవాసం, ఒక యేడు అజ్ఞాతవాసం పేర సమాజంలో ఈ పెచ్చ రిల్లి వచ్చిన విన్నా పెద్దా దుష్టాంగాల వన్నింటినీ విచ్ఛేదనం చేశాడు చివరికి కౌరవ స్వరూపంలో తన్న మహావిపత్కర శక్తి గూడా తుదపట్టించాడు ధర్మ పక్షపాతి కనక శ్రీకృష్ణుడు సైతం ఆ ధర్మ విజయానికి ఈ యావత్తు ధర్మ పన్నాసికీ కేంద్ర బిందువై అర్జునుని ఎరి రక్షిస్తూ, ఆ బీజం చుట్టూ రక్షణ వలయ నిలిచి ధర్మ సంస్థాపనకి కారకుడై ధర్మరాజు చేపట్టిన మహాకార్యానికి దోహ దం చేశాడు ప్రజా ధర్మాన్నీ, లోక కర్యాన్నీ మన పూర్వకంగా రక్షించి తత్ లక్ష్య సాధనకై కుటుంబ సౌఖ్యాలు జయం లభించి లీనతంది— సైద్ధాంతిక విశ్వాస శక్తులను అంతరాలకే ఆ ఈశ్వర శకం ఆరంభమైంది అదే పరాభవయుగాది

ఇక తర్వాత కాలంలో సమాజం మళ్లీ భోగభాగ్యాలతో మైపరచి అశ్రద్ధ జాగృతమైన సమాజ జీవనంలో తమ శక్తి సంచయం ఎరిగిస్థితిలో ఎంతటి పరిస్థితి ఏర్పడిందంటే ధర్మక్షేత్రమైన కురు క్షేత్రంలో కౌరవుల నోడించి, ధర్మజుడు పట్టాభిషిక్తు డైన రోజు ఉగాది! ఆ కౌరవుల దుష్కార్య పరంపరకు భరతవాక్యం పలకానికి సమాజ సవస్తీస్థితి ఘట పరచే మహాకార్యాన్ని స్వీకరించినవాడు ధర్మజుడు ఆతడు పరి ధర్మపు అవ తారమే! ధర్మజుడు తన సోదరులతో సహ వంద్రెండ్లు అరణ్యవాసం, ఒక యేడు అజ్ఞాతవాసం పేర సమాజంలో ఈ పెచ్చ రిల్లి వచ్చిన విన్నా పెద్దా దుష్టాంగాల వన్నింటినీ విచ్ఛేదనం చేశాడు చివరికి కౌరవ స్వరూపంలో తన్న మహావిపత్కర శక్తి గూడా తుదపట్టించాడు ధర్మ పక్షపాతి కనక శ్రీకృష్ణుడు సైతం ఆ ధర్మ విజయానికి ఈ యావత్తు ధర్మ సంస్థాపనకి కేంద్ర బిందువై అర్జునుని ఎరి రక్షిస్తూ, ఆ బీజం చుట్టూ రక్షణ వలయ నిలిచి ధర్మ సంస్థాపనకి కారకుడై ధర్మరాజు చేపట్టిన మహాకార్యానికి దోహ దం చేశాడు ప్రజా ధర్మాన్నీ, లోక కర్యాన్నీ మన పూర్వకంగా రక్షించి తత్ లక్ష్య సాధనకై కుటుంబ సౌఖ్యాలు జయం లభించి లీనతంది— సైద్ధాంతిక విశ్వాస శక్తులను అంతరాలకే ఆ ఈశ్వర శకం ఆరంభమైంది అదే పరాభవయుగాది

ఇక తర్వాత కాలంలో సమాజం మళ్లీ భోగభాగ్యాలతో మైపరచి అశ్రద్ధ జాగృతమైన సమాజ జీవనంలో తన శక్తి సంచయం ఎరిగిస్థితిలో ఎంతటి పరిస్థితి ఏర్పడిందంటే ధర్మ సత్యాన్ని ఎత్తిపట్టి ఒక పాడ, ఆచరించిన పుణ్యతరణం! ఆ ఆదర్శం అందరూ తీసుకు శకులు భారత భూమి మధ్యభారతం దాటా ఆక్రమించిన ఎడ ప్రాంతానికు వచ్చేశారు శకులకు ధర్మం అన్నది తెలీదు లేదు సంస్కృతి, ఆచార అన్నవి వారి ఆలోచనలోకే అందని అంశాలు అదర్మమే వారి ధర్మం ఘోరతరమైన దు ఎ అన్యాయాలూ, అక్రమాలూ జరగటమే వారిన్న సంస్కృతి, ఆచారాలూ అంటే సరరూప రాక్షసుల ఆ దౌష్ట్యకాండ గిర్గినవాడు అక్రమాదిత్య చక్రవర్తి! ఆక్రమ సమర్థ నేతృత్వంలో హూణులైన్యాలు శకమూకులు దేశంలో తన్న లగి లెయ్యగలిగాయి కనే, శకులు తమకు జరిగిన పరాభవాన్ని ఎత్తిచూపలేదు! లోగి శకమూకులు శతాబ్దకాలం దేశంలో తొల్లె డరా ఎదురుకు దూరంభావాయి ప్రజలు నీరసులై, కర్తవ్య విమూఢులై పన్నరక్షణకు ఒక జడభావం వారిలో పేరుకు పోయి వున్న దుర్గాపూర్వం! అంతటి తరుణంలో ఆవిర్భవించాడు మరో శక కర్త — శాలివాహనుడు అతనంత సామాన్య వంశంలో పరివారాలో పుట్టినవాడు శాతవాహనుడు రాజ్యంలేదు సైన్యాలేం లేవు అయినా అతని దక్షత అనుపమానం మనుష్యులను మనుష్యులను రిపిపాడు! పిట్టతో మనుష్యులను నిర్మించి, వారిలో ప్రాణపో, ఆ మనుష్యుల శక్తిలో శకులను జయించాడు!—అని ఒక అతి చిత్రమైన కథవుంది శాతవాహనుని గూర్చి అది నిజంకావచ్చు, కాకపోవచ్చు కాని ఒక్కటి నిజం మట్ట లంతగా ప్రాణహీనులై, బలహీనులై వున్న జాతి యులను ఎనిమోకరించి వారిలో ఆత్మాభిమాన ప్రాణాన్ని పోసి, ధర్మమను విషయరాజ్యాన్ని, పౌరుష, ప్రభావాలను తెక్కలిం వారి శక్తిసంపదయుంతో శకులను పూర్తిగా రోడించాడు ఆ మేరకు చరిత్రకు మసం కాచనిలేం! ఆ శాతవాహనుడు మన పాలిట మరో అంబా అవతారం! అవును మరి! కెరుం నుయుండితో బొమ్మను తయారుచేసి, ఆ బొమ్మకు దేవలోకానికే రక్షకునిగా — నివాయకునిగా—రూపొం దించగలిగింది అంబ! వట్టిని నలిపి, మనిషినిచేసి, జాతికి రక్షకత్వం నెర పాడ — శాతవాహనుడు! ఇక్కడ శాత వాహనుని మరొక విశిష్ట లక్షణం— పరాభవంతో తిరిగి పోజాలని శక అవ శేషాలను ఈ బృహత్తర సమాజంలో సంలీనం చేసుకోగలిగిన మహా సౌజన్య, పౌరుషమూర్తి శాలివాహనుడు! అంతటి అసభ్యతా మూర్తులు, సంస్కార రాహ తులూ, ధర్మరహితులూ శకులు— ఇంతటి మహాశక్తి సమన్వితుడై, గణ గరిష్ట డైన శాతవాహనుని ఆధ్వర్యంలో — అతని నిరంతర దీక్షా దక్షతా ప్రభావంలో ఈ పైందిన సమాజంలో లీనమైపోయి నాడు వారిని నిరాఘాటంగా జీర్ణించుకో గలిగింది ఈ జాతి! అది ఒక విచిత్రమే గాక అపూర్వమైన ఘటనఅది జరిగిందీ 'యుగాది'నాడే! అందుకే ఆ మహా నీయుని పేర ఆరంభమైనది మనకు శాలివాహన శకం

ఇక, చరిత్రలనుండి వర్తమాన స్థితులకు వస్తే — మళ్లీ బ్రిటిషు, అంతకుముందటిమహమ్మదీయ పాలనలతో మరోసారి జాతి చైతన్య, ఆత్మాభిమాన శూన్యంగా తయారైన దుష్ట ఘడీ యలు! సమాజ సమస్తమూ విఘటితంగా, శక్తిరహితంగా — ఆత్మ విస్మరణంచెంది అజ్ఞానంతో, నిరంతర బానిసత్వంతో కొట్టు మిట్టాడుతున్న దయనీయదశ! దేశంఎట్ల, సమాజం పట్ల మమత్వం నశించి, వ్యక్తిగతమైన నీద వాంచలకు బానిసలై, ఆంగ్లేయులకు దాస్యం చేయటం స్వర్గసమంగా ఎంచి, స్వత్వం నశించి, మేధావిసర్వుల సహితం దారుణ స్థాయిలో దిగజారివున్న ఘోర తరుణ మది!

'ఇది మన దేశం, మనందరిదీ ఒకే ఒక సనాతన ధర్మం. ఆ ధర్మం రక్షించ బడితే అది మనలను రక్షిస్తుంది దేశ, ధర్మాలను రక్షించుకోగలిగితే, మనల నెవరూ వోడించజాలరు మనకు ఎదురే లేదు అన్న భావన లేక, రాక, ప్రజలంతా కకావికలై హతలా కుతలం అవుతున్న సమయం

ఏ సమాజంలో వ్యక్తి తను ఆ అఖండ సమాజంలోని ఎదిర్క అంగంగా భావించు కొని, ఆ భావానుగుణంగా అనుసరిం, ప్రవర్తిస్తాడో — ఏ సమాజంలో అను శృతంగా 'అవినా' భావాన్ని జాగృతం చేసే వ్యవస్థ ఉండదో, ఏ సమాజంలో ఈ భావాన్ని ఈ వ్యవస్థను నిర్మించి, పోషించి, పటిష్టం చేసి నిర్వహించే స్వార్థ రహితమూ, వ్యక్తి పూర్ణము అయిన జాతీయ సేవక భావపూర్ణుల యొక్క నిష్కళంక యత్నం వుండదో — ఆ సమాజానికి పోటుపొ డుచు — అని గుర్తించి, నాటి త్రేతా యుగపు పరిస్థితులనుండి నిన్నటి శక మంకల వివత్తువరకూ జరిగిన విపత్తు యూల వన్నటినీ, వాటి స్వభావ, లక్షణా లను సమూలంగాను గుర్తించి, వాటి శాశ్వత పరిష్కారానికి అవసరమైన శాశ్వత శ్రేయోకారకమైన వ్యవస్థను అంకురింప చేయటానికి — మరో మహా నీయుడు ఉద్భవించాడు ఆదీ మరొక 'ఉగాది' నాడే! ఆ దినమూ వేరొక యుగాది'!

శిథిల శిశిరం పోయింది నిత్య వసంతం ఆవిష్కృతమైంది సమాజ సంఘట నానికీ, అనునిత్య జాతి జాగరణ కార్యానికీ అవసరమైన సుక విస్వార్థ, నిర్మల నిస్వంగ, నిష్కళంక వ్యవస్థను నెలకొల్పాడు ఆ మహాపురుషుడు! సమష్టికంటె సమష్టి ముఖ్యమనీ, సమష్టికి సమన్వయకరం కాని ఏ వ్యష్టి గుణమూ హర్షనీయంకాదు, విశాలదృక్పథమూ సమన్వయ జాతీయతా అంగభూతమైన ప్రతి వ్యక్తి జీవనమూ ఆ సమాజ స్వరూపపు శోభకు అను గుణంగా ప్రసరించాలనీ, ఒక విశిష్టమైన భావనతో, విస్పష్టమైన దృక్పథంతో ఆయన తన వ్యక్తిత్వమ నేమనిషి, అంటంచేసి కొని ఆ ధర్మాన్ని నిలబెట్టాడు ని మనిషి ఆ రణాత్మ కంగా ప్రవర్తించి దారి చూపినీయుడు ఆయన పరమ పూజ్యుడా కేశవబలి రామ్ హెడ్గెవార్ డాక్టర్‌జీ గా దేశ విఖ్యాతి వార్జించిన వారి జన్మదినం ఉగాది ఆ మహా త్ముని జన్మదినంతో మరో యుగాది ఏమారంభమైంది

ఇలా ఎందరెందరో మహా ధర్మ మూర్తులను, ఆదర్శ మూర్తులనూ ప్రసవిస్తూ, ఈ జగతికి నిత్యవసంతత్వాన్ని సంతరించే ఒక మహాయత్నం జరుగు తూనే వుంది ఒని తరంగా మనం — సామాన్యులంగా, సాధారణులంగా, అమా యకులమై, అంధులమై ఈ వసంత వంతతిని గుర్తించలేక, శిశిరాలలో శిథి లను పాతుకొని కూర్చున్నా, ఆ వసంతా రావ కోయిలల ప్రస్తరించే కూహూ నాదాలూ,వైతాళిక గీతిలో యీ పవిత్ర భారత భూమిని పునీతమూ, పుంభావిలసి తమూ చేస్తూనే వున్నాయి, పుంభావులు అన్న నేటి ఉగాది ఆ బ్రహ్మాండ యుగాది కావాలని ప్రతి ఉగాదికీ మనం యత్నిం చాలి ఒక రామాయణ, ఒక ధర్మరాజు, ఒక విక్రమార్కుడు, ఒక శాతవాహనుడు, ఒక హెడ్గెవార్‌జీ పరంపరకు అనుశ్రుత సార్థ క్యాన్ని సమకూర్చి పెట్టగల, అఖండ వారసత్వాన్ని నిలపగల ధర్మ, కర్మ దీక్షా తంత్ర ఎరులంకాగలగాలి వ్యష్టులను సమష్టిలో లయం చేసుకొని, సమష్టి లోనే వ్యష్టిని చూచుకొంటూ, 'ఉగాది'ని యుగాది'గా చేసుకొని, యుగాదిలోనే 'ఉగాది'ని దర్శించ గలగాలి! అస్తు

చైత్ర శుక్ల పాడ్యమి

(1 వ పేజీ తరువాయి)

సనాతనముగా అయోధ్యకు చైత్రశుక్ల పాడ్యమినాడు తిరుగు ప్రయాణ సన్నాహం చేశారని కలదు ఈ కారణంచేత కూడ ఇది పండుగ అయింది

వసురాజు తపస్సుచేసి రాజ్య పదవి సంపాదించిన ఎమ్మెల్సు ఇంద్రుడు చైత్ర శుక్ల పాడ్యమి నాడు ప్రత్యక్షమై అతనికి నూతన వస్త్రాలు ఇచ్చి లభనందించాడని పురాణ కథ ఈ సందర్భంగల్ల కూడా ఈ పండుగ గణన కెక్కింది అంటారు

ఇట్టివిధాల గణన కెక్కిన ఈ పర్వాచరణ విధానాలను ధర్మాంధువు నూతన సంవత్సర కీర్తిద్వారంధం — ప్రతి గృహధ్వజా రోహణం — నింబ పత్రాశనం — సంవత్స రాది శ్రవణం — నవరాత్రారంభ' అని చెబుతూ ఉంది

పర పండంగి కర్తలు తమవాడు చేయు వలసిన పనులను ఇలా చెబుతారు లబ్దాది త్రైరాభ్యంగం — నూతన వస్త్రాభరణ ధారణం — సింబుకుసుమ భక్షణం — పంచాంగ శ్రవణం — ప్రసాదానం రాజదర్శనం — వసంత నవరాత్ర ప్రారంభం

వ్రత గ్రంథాల్లో ఈ పనులు కాక అధికంగా చత్రవామరాది స్వీకారం,బ్రహ్మ పూజనం, దేవ పూజ, మహాపుహేశ్వర పూజ, సర్వాచ్ఛాంతి కరమహాశాంతి పౌరుష ప్రతి ప్రద్యుతపు మరుగు రవి ఈనాటి కృత్యాలుగా చెప్పబడ్డాయి

వీటి లభ్యతలో సమన్వయము చేసి పరిగణిస్తే ఆనాటి విధానాక కృత్యాలలో ఈ క్రింది పదిన్నీ ముఖ్యమైనవిగా తేలుతూ ఉం'

1 ప్రతి గృహధ్వజారోహణం
2 తైలాభ్యంగం
3 నవవస్త్రాభరణ ధారణం, వస్త్ర చామరాది సత్కారం
4 దమనోత్సవ బ్రహ్మోత్సవ
5 సర్వాచ్ఛాంతి కర మహా శాంతి పౌరుష పత్రప్రద్యుతమ దీనే సంప్రదాయిక అంటారు
6 నింబకుసుమ భక్షణం
7 పంచాంగ పూజ, పంచాంగ శ్రవణం
8 ప్రసాదన ప్రారంభం
9 రాజ దర్శనం
10 వసంత నవరాత్ర ప్రారంభం

తాత్పర్యం కాగా ఈ పది ఆచారాల్లో ఈనాడు మనం ఎన్ని ఆచరిస్తున్నాము ?

నిరోధికృత్ ఫలాలు

(6 వ పేజీ తరువాయి)

వ్యవహరించుకుంటూ పోవలె కొంత జాగ్రత్త, మెలకువతో వ్యవహరించుకుంటూ పోవాలి మీరు తలచేది ఒకటి, జరిగేది మరొకటిగా ఉంటుంది కుటుంబ ఆరోగ్యాలు కలతలు లేగుతవి పుష్యమాసము నుండి గ్రహస్థితి క్రమేపీ బాగుంటుంది అప్పటి నుండి మీ పరిస్థితులు అన్నియూ సవ్యంగా నడవిపోతూ ఉంటవి వ్యాపార ఉద్యోగాల్లో అనిశ్చిత పరిస్థితి క్రమేణా తగ్గి లాభం పొందగలరు అన్ని రంగాలలో ఉండువారికి మేలుగానే ఉంటుంది సంఘంలో గౌరవ మర్యాదల బాగుంటవి వ్యవహారాలు మీకు అను కూలంగా మారుతవి కష్టములు శ్రమకు తగ్గ ప్రయోజనం పొందగలరు స్పెక్యులేషన్ లాభిస్తుంది ధనిష్ఠా, పూర్వాభాద్ర నక్షత్రముల వారికంటే శతభిషా నక్షత్రంవారికి మేలుగా వుంటుంది

మీనం

(పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర,రేవతి)

ఈ సంవత్సరము ఈ రాశివారికి ఆదయం2, వ్యయం8 రాజపూజ్యం 1, లవమానం 7 ఏలినాటిశని మిమ్ములను ఇప్పటికివదిలింది శని ప్రస్తుతం అనగా మేనెల నుండి అనుకూల స్థితి కల్గిస్తుంది గురువు భాగ్య స్థానంలో వుండటం బాగా మేలుచేకూరగచ్చు లాభిమ సంధున్న రాహువు కూడా మంచి చేయును సంవత్సరములోమార్గశిర మాసము వరకు గ్రహస్థితి మిశ్రమంగా వుండుట వలన కార్యాలు కలవచ్చు కుటుంబంలోనూ అంతో సమయలతో కాలక్షేపంచేయుటయు, మనస్సుకు వేధిస్తున్న సమస్యల పరిష్కార మవటం, ఆరోగ్యాలు కుదుట పడటం మొదలగుశుభ ఫలితాలే ఎక్కువగా వుంటవి గృహ నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభిస్తారు సంఘంలోపేరు ప్రతిష్ఠలు గౌరవ మర్యాదల బాగుంటవి అన్నిరంగాల్లో వుండే వారికిబాగ ంటుంది దూరప్రయాణాలు చేయుటం, వ్యవహార లనుకూలతలు, రాజకీయాల్లోముం దంజ, జయం లభిస్తుంది నూతనాటక ఎదు గరి మెప్పు, గౌరవం లభిస్తుంది ఉద్యోగు లకు ప్రమోషన్లు, అధికారవర్గ అండదండల ఏర్పడుతాయి స్థానమార్పు లంటవి జీవి తం మరొక క్రొత్త మలుపు తిరుగుతుంది ఆస్తి వ్యయానుమానుండి గ్రహస్థితి మిశ్రమ ఫలితాలిస్తుంది కొంత జాగ్రత్తగా వ్యవహ రించుకుంటూ పోవాలి ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రజాతకులకంటే పూర్వాభాద్రానక్షత్రము వారికి మేలుగా వుంటుంది

అరుణోదయం

(శేష పేజీ తరువాయి)

భాస్కర్ యింటికి రావడం లేదనీ, ఎక్కడ వుంటున్నారో, ఎక్కడి కెళ్లారో తెలియ దనీ వసుంధర వెళ్లిన రోజునే పోస్టు పేమ్ ఒక ఇన్లాండ్ లెటర్ యిచ్చి వెళ్లాడనీ ఆ ఇన్లాండ్ లెటర్ ఈ కవరులో వస్తు తున్నాననీ వ్రాసింది ఆ ఇన్లాండ్ లెటర్ ఏమిటా అని బయటకి తీసింది ఆ లెటర్ తనదికాదు ఎవరో భాస్కర్‌కు వ్రాశారు వెనక్కి త్రిప్పి చూసింది ఫ్రమ్ అడ్రసు లేదు

లెటర్ ఓపెన్ చేయకుండా ప్రక్కల నుంచి చదవడానికి ప్రయత్నం చేసింది ఎలాగో అది అరుణ వ్రాసిన ఉత్తరమే అని పసికట్టిన తర్వాత అది విప్పకుండా వుండలేకపోయింది

''ప్రియమైన భాస్కర్!''

మొదట ఆ సంబోధనతోనే వసుంధరకు వళ్లు మండింది

అసలిదెవరు తాళికట్టిన పెళ్లాంలాగ? ఇలా ఎంతమందిని ఏల్లో చేసుకుందో, ఎన్ని కొంప లార్చిందో ?

మళ్లీ లెటర్ చదవడం ప్రారంభించింది

''నీవూ, నేను ఎన్నడూ పాడ్పులు దాటని స్నేహితులుగానే వున్నాం కాబట్టి ఆ స్నేహార్థిత్యా నిన్ను ప్రియమైన భాస్కర్ అని పిలవగలిగాను మరోలా అర్థం చేసుకోకు ''

అసలు నేను మీ యింటికి వచ్చిన పని పూర్తికాలేదు నేనే కొన్ని ముఖ్య మైన విషయాలు మాట్లాడాలని వచ్చాను వసుంధర అక్కయ్య వూరినుంచి ఎప్పుడు వచ్చారో నాకు తెలియదు

ఇంతకు ముందు నీవు గుంటూరులో వుండేటప్పుడు, మీ ప్రక్క వాటాలో వున్న లెక్చరర్‌గారి భార్య నా క్లాస్‌మేట్ ఆ మధ్య మేము హైదరాబాద్‌లో కలుసు కున్నప్పుడు ఏదో మాటల సందర్భంలో వాళ్లి పక్కింట్లో వున్న ఒక వ్యక్తి గురించి చెబుతూ, ఆయన ఏదో పంకన భార్యను తప్పు పట్టడానికిచూస్తాడనీ,గ్లాసుకింద పడినా ఈగవాలినా భార్య చెంప వాయ గొడ్తాడనీ చెప్పింది ఆ పెద్దమనిషి ఎవరం అడిగాను, అంతటి పెద్దమనిషి నీవే అని తెలియక

కొత్తగా పెళ్లయిందనీ, పేరు భాస్కర్ అనీ, అతనూ లెక్చరర్ అనీ చెప్పేసరికి నా మెదడు కొంచంసేపు పనిచేయడం మానేసింది నీవే అని సందేహించినా, నిర్ధారించుకోవడం కోసం ఏ కాలేజీలో లెక్చరర్ అని అడిగాను ఆమె 'చెబుతూ, 'ఏం నీకు తెలుసా' అని అడుగుతుంటే, 'అవును తెలుసు!'' అనగలిగే ధైర్యం లేకపోయింది నాకు నిజం చెబుతున్నాను నీ మీద పట్టరాని కోపం కలిగింది నాకు

భాస్కర్! కట్టుకున్న భార్య నీనుంచి తిండి, బట్ట, మేడలు, మిద్దెలు నగలు ఆశించదు అన్నిటికంటే ముందుగా నీ ప్రేమనే కోరుకుంటుంది ఆ తరువాతనే యింకేమైనా

ఒకప్పుడు నన్ను పెళ్లి చేసుకోవాలని కలలు కన్నావు వస్తడిగావు కానీ నీ వేలు కోరిన నిజమైన స్నేహితురాలి నైతే నిన్ను పెళ్లి చేసుకోకూడదనే నిర్ణ యానికి వచ్చి, శాశ్వతంగా ఎప్పటిలా స్నేహితులుగానే వుండిపోదాం, మన స్నేహం మరిలత నిర్మలత్వాన్ని ఆపాదించు కొంటుంది అని చెప్పాను అప్పుడు అలా ఎందుకు చెప్పానో నీకు తెలుసు! నువ్వు నన్ను పెళ్లిచేసుకుని వుంటే నీ తమ్ముళ్లకి, చెల్లెళ్లకి పెళ్లిళ్లు అయ్యుం డేవి కావు నీవు లెక్చరర్ అవడానికి కారకులైన మీ మేనమామ మిమ్మల్ని 'కృతఘ్నుడు' అని నిందించ వుండేవారు మీ తమ్ముళ్లు, చెల్లెళ్లు మనవల్ల ఇబ్బందిపడి గురయ్యేవారు ఆనాడు ఇవన్నీ ఆలోచించే అలా చేశాను

ఆరోజుల్లో ఆడది, మగవాడితో సమానమని చెప్పేవాడిని మరి ఇప్పటి నీ ప్రవర్తన మాట యేమిటి? ఒకవేళ నన్ను పెళ్లిచేసుకున్నా అలాగే బాధించే వాడివా ?

నీ సంసారంలో నన్ను నీ భార్యగా వూహించుకున్నావు వాలోని నీకు కన్పించిన ఆకర్షణలు, మరి ఒలాటివేవో వసుంధరలో లేవని ఆంచనా వేసుకుని అడు గడ క్కి అవేమి వాంసిస్తున్నావు చాలా పొరబాటు చేస్తున్నావు భాస్కర్! తన భార్యను ఆదరించని వాడు మరో ఆడ దాని విలువను గుర్తించలేడు అందుకే నన్ను మందలించి సరైన దోవలో పెట్టా లని వచ్చాను కాని మీతోబాటు మీభార్య వసుంధరగారు కూడా వుండటం వల్ల మిమ్మల్ని వందలించలేకపోయాను

ఇప్పటికైనా నీ తప్పు తెలుసుకు వసుంధరక్కయ్యను ప్రేమతో చూస్తా వని అనుకోమంటాన్నా? అలా నాకు మాటివ్వాలి! అలా కానివాడు నీతో మాట్లాడాలనే ఆసక్తి కూడా వుండదు నీలో అటువంటి పికెన్‌ని నేను సహించ లేను ప్రేమ అనేది యిచ్చి పుచ్చుకోవాలి భాస్కర్!

ఉంటాను
అరుణ

వసుంధర కన్నీటి బిందువులతో ఆలెటర్ తడిపోయింది గుండెలో ఏదో గుచ్చు కున్నట్టు బరువుగా వుంది దిండులో తలదూర్చి వెక్కి వెక్కి ఏడ్చింది

'నా సంసారం చక్కదిద్దాలని వచ్చిన నిన్ను ఎంత అపార్థం చేసుకున్నాను! కళ్లుండీ గుడ్డిగా ప్రవర్తించే ప్రేమికు లకు సరైన దృష్టిని యిచ్చే ప్రేమ నీది! యువర్ లవ్ ఈజ్ నాట్ బ్లైండ్! అరుణా! నా జీవితం సాదుగునా నీ మేలు మరిచిపోను'' అంటూ కన్నీళ్లు తుడుచు కుంది.

Sensons/885C/1 TEL

ఆర్గో

కంటికింపైన క్రొత్తరకం వస్త్రాలు

ఆర్గో మాటింగులు పర్దింగులు అనేక రంగులలో డిజైన్లలో కలవు ● ఆర్గో 100% టెరిన్ మరియు 'టెరిన్ బ్లెండ్ సూటింగులు. ● ఆర్గో 80 . 20 'పాలియెస్టర్' కాటన్ పర్దింగులు. ● ఆర్గో 67 : 33 'టెరిన్'–కాటన్ పర్దింగులు. ● ఆర్గో నిట్టెడ్ పర్దింగులు. ● మామూలు దుస్తులకు, స్పోర్ట్స్ దుస్తులకు ఆర్గో వస్త్రాలు.

ఆర్గో



ఆర్గో టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 59, అప్పోలో స్ట్రీట్, బొంబాయి 1 ● 310/311 లింగిచెట్టి వీధి మదరాస్-1

కమ్మని వంటకు క్రొత్త ఉషా కుకర్



రుచికి, త్వరితమునకు
సురక్షితమునకు
పొదుపైన ప్రెషర్ కుకర్

పేదుకైన వంటకు ఉషా ప్రెషర్ కుకర్. బంగాళా దుంపలు, మాంసము నుంచి శిశు పోషక పదార్థములవరకు—ప్రతిరకమైన పిండి వంటకములకు—ఉడుకుటకు, ఆవిరి పెట్టుటకు అన్నింటికి ఉషా ప్రెషర్ కుకర్.

ప్రవీణతకు ఉషా ప్రెషర్ కుకర్. వంటచేయు విధానము ఒకేసారి చూడండి. హాయిగా విశ్రమించండి, నిముషములో అరగింపు భోజనం మీ ముందు తయార్.

ఏ విధమైన వంట చెలుకు మీదైనను సరే తక్కువ వ్యవధికొరకు ఉషా ప్రెషర్‌నే వాడండి. భద్రమునకు, పొదుపుకు, సులభమైనది చిరకాలము వాడుటకు సరిపడినది ఉషా ప్రెషర్ కుకర్.

కొన్న తర్వాత సహాయపడు మా సమర్థనీయమైన ఉషా టీంను వద్ద: 5, 6, 7 మరియు 8 లీటర్ల సైజు వరకు దొరుకుతాయి ఉషా ప్రెషర్ కుకర్ 5 సంవత్సరములవరకు గ్యారంటీ.

ఉషా
ప్రెషర్ కుకర్
ఉషా నే కొనుక్కోండి–దాన్నిమించినది లేదు.

ASP/U/1 TEL